# నర్సీపేట ఒత్తుల పంతుల రాణి



అవునయ్యా. తిరిగిందీ! ఏవిటీ తిరిగితే?

తిరిగినందువల్ల ఎవరికీ ఏ విధంగా చెరుపూ, నష్టవూ లేదే

ఎవరి సొమ్మూ అన్యాయంగా, అక్రమంగా పడేసుకు గావడం లేదే.

తిరిగితే ఏవిటట?

గొప్ప గొప్ప కుటుంబాల్లో. ఈ రోజుల్లో మదుదుల్లోనూ. మోవల్లోనూ రహస్యంగా ఎంత మంది తిరగటం లేదు?

ఎంతమంది పనివాళ్ళని మరగటం లేదు?

దానికి న్యాతీసిపోయిందా ఏం?

—అవును. ఆమె శరీరమూ ఆమె మనసూ. ఆమె కోరికలూ! ఆమె యిష్టం! మధ్యని బజారు వాళ్ళ కెందుకు?

అట్లాంటి క్రీడలు తాము చెయ్యలేదే- తమకే ఆ అవకాశం రాలేదే - అట్లాంటి సదుపాయం తమకే లేకపోయెనే అని ఏడుపు తప్పించి- వీధిలో వాళ్ళకెందుకూ అంట ఆమె తిరిగితే?

"ఇది విన్నారా, పార్థసారథి భార్య జయ లక్ష్మి తిరుగుతుందిట!" —మజ్జిగన్నం గొంతుక పోసుకుంటోంటే గుమ్మంలో దీపం సెమ్మెలా నిలబడి అన్నది శ్రీమతి

చెప్పొద్దూ! సవాలక్ష సమస్యల్లో. ఆఫీసు వ్యవహారాల్లో మనసు చిక్కబడిన దారం వుండలా వుంది. అసేదో ఆలోచిస్తోంటే అన్నది శ్రీమతి

కోపాన్ని తొక్కిపట్టి "ఊహూ!" అన్నాడు తను

"ఆ తల్లిబుద్ధి తెక్కడికి పోతుంది? ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా?- తను నాడిలిన బులెటిన్‌తో తృప్తిపడలేదు కాబోలు శ్రీమతి మళ్ళీ విషయం కొనసాగిస్తూ అన్నది

"చూడవోయ్ రుక్కూ! వీధిలో వాళ్ళ వూసు లన్నీ మనకెందుకు చెప్పు?-మన పిల్లల గుడ్డలూ గోడులూ చదువు సంధ్యల సంగతి చూసుకునే సరికే గుడ్లిళ్ళుగొస్తున్నాయే?-అట్లాంటిది లోకుల విషయాలు చర్చించుకునేంత వుత్కంఠ మన కెందుకు చెప్పు?"

—మరొకరి విషయంలో జోక్యం కలిగించు కోవడం ఎంత అనవసరమో వివరించి చెప్పేడు తను

"అడిగాదండీ—ఆ పిల్లకి అవేం పోయే బుద్ధు లని?"

"ఇహ చాలించు నీ వార్తా ప్రసారం! మన సమస్యల్లోనే మనం సతమతమవుతూంటే వీధిలో వాళ్ళ విషయాలన్నీ మనకెందుకోయ్?"

—దొక్కా గుండీలు కుడుతూ పెన్వయిన దారం అంతటితో పుటుక్కున తుంపేసినట్టు యిహ నా ప్రసంగానికి అంతటితో ఫుల్‌స్టాప్ పెట్టేశాడు తను.

* * *

మూసవుడి తీరని కోరికలన్నీ తోకలై ఆకాశా నికి అంటుకుపోయినట్టున్నాయి

ఎవరో దయతో మీదపడబోయే నల్లబూతాన్ని గోవర్ధన పర్వతంలా ఎత్తి ఆపుజేసినట్టుగా వుంది ఆకాశం

పక్కన ఎలుకని ఉడి పడుకున్న పిల్లిలా నిద్ర స్తున్నది శ్రీమతి శ్రీమతి చెప్పిన జయలక్ష్మి తనకి తెలుసు!

ఆవిడ భర్త సారథి తన స్నేహితుడే!

**అసలు స్నేహితుడనేవాడి భార్యని కామంపు టాలోచనల్తో చూస్తే-అట్లాంటి బుద్ధివున్నదని తెలిస్తే స్నేహితుడనే వాడెవడయినా కృష్ణానందం మేష్టార్నిలా యింట్లోకి రానిస్తాడూ? వాకిట్లోనే మాట్లాడి పంపెయ్యడూ....**

రోజూ సారథీ తనూ రేణుకా స్టూడియో దగ్గిర కలుసుకుంటారు

ద్వారపాలకుల్లా స్టూడియో బయట కుర్చీలు వేసుకుని రామాయణంనించి రాజకీయాల్దాకా పరిహా మాట్లాడుకుంటారు

మరి అదేం స్కూలో. అదేం పంతులుద్యో గమో ఏవిటోగాని- ఎప్పుడూ ఫోటో స్టూడియో దగ్గిరే వుంటాడు- బాలరాజు మీసకట్టుని కుడి చేత్తో నిమిరి వోదార్చుకుంటో

అదే అడిగేడు తను

"ఎప్పుడూ యిక్కడే ప్రారంభోత్సవ శిలా ఫలకంలా వుంటావు. మరి ఎప్పుడు కొలువుకి వెళ తావూ, ఎప్పుడొస్తావూ?" అని

సమాధానంగా పెదవుల రెండుచివర్ల సికుంచ తోరణాలు ఏర్పడేలా నవ్వుతూ.

"అసలు మేంచెప్పేదా వింటావని. వినాలనీ అనుకో! ఎవడికేడిచింది ఈరోజుల్లో!" అన్నాడు.

"అసలు మీకొచ్చేదిస్తే గదా చదువు మరొక డికి చెప్పడానికి!" అంతో యింతో సుదూర బంధువవుతాడేమో- చనువుగా అనేవాడు తను

సమాధానంగా బట్టతల నిమురుకుంటూ నవ్వే వాడు సారథి. ఆ సారథి - అతని భార్య జయ లక్ష్మి!

గారంబట్టిన ఆ ఎత్తుపళ్ళు- పక్కపాపిడి తీసి ఎగదువ్వినజుట్టు- అచ్చు మన తెలుగు వీక్లీల అట్టచివర్న టూత్‌పౌడరు కంపెనీవారి అడ్వర్ టైజ్‌మెంటు అతివలాగే వుంటుంది.

అదాన్ని చూస్తే- ఈవిడే ఆ విరళ కుసుమ ప్రమాదంగూడా వుంది కాకపోతే టూత్ కంపెనీ వారి ఎడ్వర్‌టైజ్‌మెంటు పనితికి జయలక్ష్మికి న్యా అయివాళ్ళ వయసుఎక్కువుండొచ్చు అదుగో అతేడా తప్పిస్తే పెద్ద పెద్ద ఆ కళ్ళు- యింత పొంచుని కనిరెప్పల వెంట్రుకలు- పళ్ళు ప్రద ర్శిస్తో ఆ చిరునవ్వు- ముద్దొస్తున్న అమాయకత్వం లాంటి ఆ చూపు-

అయితే ఆ సారథి భార్య జయలక్ష్మి- తిరుగు తుందీ? ఏవో- తిరుగుతుందేమో!

తిరక్కపోతే వీధి వీధీ ఎందుకనుకుంటారు? తిరుగుతూనే వుండొచ్చు.

అయినా తిరుగుతుందంటే తిరగమా పాపం?

అటుగుర్రంలా పింపిటలాడే యవ్వనంతో వసంత ఋతువులో కుసుంధర్లా వున్నది. పెళ్ళయి ఆరేళ్ళవుతున్నా కాన్పు రాలేదు ఒక పిల్లా పిచికానేరు!

వీడు సారథి- వీడు చూడబోతే మనిషి బాల రాజులో శివగామలా పిట్టంత వుంటాడు వయసు గూడా యిద్దరిమధ్య చాలా తేడానే వున్నట్టుంది.

దానికితోడు వీడు- శుభ్రంగా పుష్టిగా పుష్టిగందేసు

కోక తరచు పేకాటా, తాగుడూ నేర్చుకుంటు న్నాట్ట

తనమాటకి అప్పుడప్పుడూ ఈ విషయంతెలిసి సునితంగా మందలిస్తూ చెబుదామనే అను కున్నాడుగానీ-

ఎవరనుకుంటాడో ఏమోనని అంతగా స్వతం త్రించలేకపోయాడు

* * *

"నీకీ విషయం తెలుసా?" అన్నాడు భాస్కర్ స్టుడియో రత్తయ్య- ఏమీ తోచక వాడి స్టుడియోలో కాసేపుకూచుని పిచ్చాపాటీ మాట్లాడు కుందామని వెడితే

"ఏ సంగతీ?" కనుబొమలు కుంచించుకుని అడిగేడు తను.

"అదే- మన సారధికి టీబీ అట!"

-తను ఆశ్చర్యపోయాడు; అందుకే కాబోలు ఈమధ్య పొడిగా దగ్గుతున్నాడు! మనిషి కూడా వాగులో నీళ్ళింకిపోయినట్టు తగ్గుతున్నాడు.' అను కున్నాడు తను

"ఆ- నువ్వెప్పుడూ కొంచెం క్లోజ్‌గా వాడితో కలిసి తిరుగుతుంటే-" అన్నాడు రత్తయ్య

రత్తయ్య చెప్పిన వార్తవిని- తనకెదో టీబీ అంటుకుంటుందనికాదుగాని- ఎంతో ఆందోళన చెందాడు!

తన మనసు కూడా ఎంతో దుఃఖపడింది

'అయ్యో! కొద్ది వయసులోనే వీడికి రాకూ డని జబ్బువొచ్చిందే!' అని మనసు వికలమయి పోగా— లేచివొచ్చాడు

మనసు- ఎవిటో స్పింగురుతో మెదడు లాగేసి నట్టనిపిస్తే- రోజా కేఫ్‌కి దారితీసి- ఓ అరక్షీర శర్కరాపూరిత విదేశీ కషాయం పుచ్చుకుని కాస్త గుండెలు కుదుటపడినట్టయి గృహోన్ముఖు డయ్యాడు.

దార్లో — సారధి భార్య జయ- పండివాగు సమీపంలో తనకెదురొస్తోంది; తలవొంచుకుని!

తన్ని చూళ్ళేదు!

ఎవడో కుర్రాడు అపురూపంగా పందెంకోసం మేపిన పోట్లగిత్తలా సఫారీ డ్రెస్‌లో వున్నాడు. ఏదో మాట్లాడుతున్నాడు!

జయలక్ష్మి గూడా తలవొంచుకుని మందంగా నవ్వుతూ ఏదో సమాధానం చెబుతున్నది.

ఆశ్చర్యంతోనూ, కోపోద్రేకంతోనూ తనఒళ్ళు కొంచెంగా వొణికింది.

దగ్గిరకి సమీపించిన జయ- అనుకోకుండా తలెత్తితన్ని చూసి- గొడుగుని చూసిన గొడ్డులా కళవళపడింది

తను ఏమీ గమనించనట్టు తలవొంచుకుని వెళ్ళిపోయేడు.



* * *

గుబురుగా ఎదిగిన బంతిమొక్కలా - పసుపుకి తిరిగిన వేపాకురంగుఛాయలో నూనిరాసినట్లు మిసమిసలాడుతూ చాలా అందంగా వుంటుంది జయ.

అందుకే - ఆమెని చూసినప్పుడల్లా చింత కాయకొంటున్న పిల్లవాణ్ణి చూస్తూన్నట్టే అనిపిస్తుంది తనకి.

కాని - స్నేహితుడి పెళ్ళాం!

గురుపుత్రినీ, స్నేహితుడి భార్యనీ అట్లాంటి కోరికల కళ్ళతో చూడకూడదంటారు పెద్దలు.

అసలు స్నేహితుడనేవాడి భార్యని కామంపు టాలోచనల్తో చూస్తే - అట్లాంటి బుద్ధివున్నదని తెలిస్తే స్నేహితుడనే వాడెవడయినా కృష్ణానందం మేష్టార్నిలా యింటోకి రానిస్తాడూ? వాకిట్లోనే మాట్లాడి అట్నుంచటే పంపెయ్యడూ యింటోకి రమ్మనీ మాటవరసకయినా అనకుండా!

అప్పుడు జయలక్ష్మి సంగతే తీసుకుని ఆలోచిస్తే - వూహు! తను పలకరిస్తే - నవ్వితే - నిర్మొగమాటంగా తెలుగు సినిమా పాటల కవిలా మాట్లాడితే - ఒకవేళ సారధితో చెబుతుందేమో! అమ్మో ఇంకేవన్నా వుంది చెబితే! - వాడెంత బాధపడతాడు! తక్కిన స్నేహితులు పదిమంది తోనూ చెప్పుకుని ఎంత యేడుస్తాడు! ఆ పదిమంది స్నేహితులూ తన్ని ఛీకొడుతూ ఎంత దుయ్యబడతారు!

ఊహూ! వీల్లేదు! కోరికల గువ్వలు జయలక్ష్మిమీద వాల్తున్నా మనసు ఆమెని ఎంతిగా కోరుతున్నా మస్తిష్కం జయలక్ష్మితో సుఖం కోసం ఎంతగా పోరుతున్నా - ఆమెచూసిన ప్రతి తడవా కళ్ళెం తెంపుకోవాలని ప్రయత్నించే గుర్రంలా మనసు ఎంతగా పుర్రెబొర్రలాడుతున్నా - తనకై తను తెగించి జయలక్ష్మితో అట్లాంటి సంభాషణ ఎత్తడు; అట్లాంటి తిమురింపు చూపులు చూడడు.

'ఈలోకంలో ప్రతిదీ కావాలనుకోవడమూ, కోరుకున్న ప్రతిదీ అనుభవంలోకి రావాలనుకోవడమూ అవివేకం! చూసిన ప్రతి వొస్తువూ కావాలనుకుంటే మరి ఎట్లా కుదురుతుందీ' అనుకున్నాడు తను.

అనుకున్నాడు గాని - మర్నాడు సాయంత్రం తన పదేళ్ళ ఆడపడుచుతో సినిమాకి కాబోలు, వెడుతూ నవ్విన ఆ నవ్వు -

వెయ్యివోల్టుల విద్యుత్తు తన శరీరంలో ప్రవహించినట్లయింది. నరాల్లో రక్తం చేపపిల్లలుమల్లే ఎగిరిపడుతూ గుండెలు ధడధడ కొట్టుకున్నాయ్! మనసు లబలబలాడింది!

వెచ్చగా బుగ్గల్లోకి ఆవిరి తన్నుకొచ్చి కళ్ళు ఎరుపెక్కినయ్! కాళ్ళకి సడన్ బ్రేక్ వేసి గేరు మార్చి - తనూ సినిమాకి వెళ్ళేడు.

ఇంటర్వెల్లో బయటికి రమ్మన్నట్టు చేత్తో సైగచేసేసరికి గట్నించి బయటికొచ్చిన జయతో చెప్పేడు - ఎవరూ చూడకుండా జాగ్రత్తపడి

"రేపొద్దున పదిగంటలకి స్టేట్ బ్యాంకు దగ్గిర కనబడు; నీకోసం ఎదురుచూస్తూ తపస్సు చేస్తుంటాను! నీతో చాలా విషయాలు మాట్లాడాలి!" - జవాబుకోసమైనా ఎదురుచూడకుండా గబగబా వొచ్చేశాడు. మళ్ళీ వెనక్కి తిరిగిచూడా చూళ్ళేదు.

ఇహను మనసు సినిమామీదలేక - ఓ వేళ ఖర్మగాలి సినిమా వొదిలిపెట్టింతర్వాత జయ వెనకే తనూ రావడం సారధి కంటబడితే కొంపమునుగుతుందని భయపడి - యింటర్వెల్ అయి మళ్ళీ ఆట మొదలెట్టగానే యింటికొచ్చేశాడు తను.

* * *

తను నాస్తికుడు కాడు గనకనున్నూ, దేవుడికి తనమీద ప్రత్యేకమైన అభిమానం వుండటం చేతనున్నూ, గత జన్మలో భగవంతుడికిచ్చిన ఏ పూలతోనో పూజచేసి వుండటంవల్లనున్నూ

వేగిపోయే కోర్కెలతో తనపడే మథన భగవానుడు చూళ్ళేకపోవడంవల్లనూ,

ఈ జన్మలో తనకీ, జయలక్ష్మికీ రాసిపెట్టి వుండటంవల్లనూ, పిల్లిచోటికి పునుగునందించే భగవానుడు పిల్లినోటికి ఎలకని అందించినట్టు జయలక్ష్మిని తన వశం చేశాడు

జయలక్ష్మి తనదయిన ఆ మర్నాడు తనకి ప్రపంచంలో మూడొంతులు జయించిన అలెగ్జాండరు కూడా తనకంటే గొప్పవాడు కాదనిపించింది.

మరి ప్రస్తుత జన్మలో తను సాధించవలసిన ఘనకార్యం తనకితెలిసినంతమేరకు ఏమీలేదనే అనిపించింది

అడపా దడపా పడీ, పార్కూ సినిమాలకీ, జాకెట్టుముక్కలకీ తిప్పితే - తను పెద్దగా యిచ్చింది గూడా ఏమీలేదు

రోజుమార్చిరోజు -

బకాసురుడికి ఆహారంలా

దూడకిపాలిచ్చి పులివగ్గిరకి నమ్మకంగా వొచ్చిన ఆవులా -

దేవదేవి కోసం వెర్రి వ్యామోహంలోబడ్డ విప్రనారాయణుడులా కాళ్ళకూరివారి నాటకంలో మల్లే -

కొత్తపిచ్చివాడు పొద్దెరుగడన్నట్టు -

తమకంతో తన పొందుకోసం వొచ్చే జయని చూసి ఎళ్ళతరబడి నీటికి మొఖంవాచ్చిన మర్రిచెట్టు గుర్తొచ్చింది!

మగవాసనకోసం అలమటించే మాతంగకన్య గుర్తొచ్చింది!




ఉచితం

ఓ పుస్తకాల షాపు ముందు ప్రకటన.

"అందమైన అమ్మాయి ప్రేమించాలంటే ఏం చెయ్యాలి" పుస్తకంకొన్న వాళ్ళకి ప్రేమించిన అమ్మాయిని వదిలించుకోవడం ఎలా? పుస్తకం ఉచితం"

-వి. బి. నరసింహారెడ్డి (గుంటూరు)

సోమరి పోతులు



.. తనతో సంబంధం ఏర్పడ్డనాట్నుంచి జయ లక్ష్మి ముఖంలో ఎంత కళాకాంతులొచ్చాయి!

ఆ అవయవాల మిసమిసలు- నరనరానా వెలుగులీనే ఆ తృప్తి- ఏవిటో అప్పుడే తన బతుక్కి అర్థం స్ఫురించినట్టు- ఆ ముగ్ధమోహనమైన నవ్వులు! ఆ క్రీగంటి చూపులు. నవ్వీనవ్వనట్టుండే ఆ పెదవి విరుపులు!

నడకలో ఆ చలాకీతనం-

గ్రహణం వీడిన జాబిల్లిలానే-

ఆమె ముఖంలో ఎంత తృప్తి! ఎంత నిండుదనం ఏదో వరం సిద్ధించినదాన్లాగే తయారయ్యింది జయ

అంతటి వెలిగిపోయే సౌందర్యం-యింతటి కామతృష్ణ- ఇన్నాళ్ళూ ఈమెలో ఎక్కడ దాగివున్నాయో అనిపించింది.

తనపై అంతగా ప్రగాఢ ప్రేమ కుదురుకొంటుందనీ, మాధవీలతలా తన శరీరాన్ని మనసునీ అంత త్వరితంగా అల్లుకుపోతుందనీ

కలనైన అనుకోలేదు తను

ఒనాడు...ఎప్పుడూ సమావేశమయ్యే సుబ్బారావింట్లో...మిదఖుడి గోముగా చొక్కా గుండీలు విడిరిస్తూ. కోసిన మాంసం రంగులోని మూతి సున్నాలా చుట్టుకుని గారాలుపోతూ. వాంఛానంతో వేగిపోయే అర్థనిమీలిత దృక్కులతో తన కళ్ళల్లోకి చూస్తూ చెప్పింది జయ.

తనకి నాలుగో నెలని!

గుండెలు దడదడా కొట్టుకోగా

కళ్ళింతలు చేసుకుని చూసేడతను.

సెక్సీగా కిలకిల నవ్వుతూ

తన్నిమట్టిగా పెన్‌మైక్‌లా వాటేసుకుని- వూపిరి తీసుకోనివ్వకుండా ఎన్నిమార్లో చుంబించింది.

తను వోదిన్న పిట్యూర్సి పుచ్చి ఈ వార్తకి సంతోషపడాలా, అఖర్లేదా అని ఆలోచిస్తూ లేచి వచ్చేశాడు.

* * *

టేబులుమీద కూచున్న రేడియో కామవర్ధని రాగంలో స్వాతి తిరునాళ్ కీర్తన శ్రావ్యంగా వినిపిస్తున్నది.

దొడ్లో వేపచెట్టు దేశంలో ముక్కుబేసర్లన్నీ తనే పెట్టుకున్నట్టున్నది; వాటిచివళ్ళు చివాళ్ళ ముందు కొమ్మల్లా కదలాడుతున్నాయి.

ఎవరో ఒళ్ళు బెరిగిన వాడికి విసుర్తున్నట్టుగా వున్నాయి వేపమండలు. ప్రాతికాలపు చల్లగాలి సిగరెట్ పొగ పుక్కిట బట్టి వొదుల్తున్నట్టుగా పిస్తున్నది.

కొమ్మల్లో ఎక్కడో దాగునివాసంత దూతిక కొసరికొసరి కూస్తున్నది-రాబోయే వుగాదిని తలుపుతూ!

చిర్నవ్వుతో పందిరి మంచంపై కూచున్న మగణ్ణి సమీపించింది జయ

భార్య కళ్ళు వెలిబుచ్చే కామనలు గ్రహించి

"పూర్తిగా నయమయ్యే వరకు సంసారం కూడదన్నాడు డాక్టరు" అని చెప్పేడు సారథి

ఎండకి పగిల్న పత్తికాగలా నవ్వుతూ- రేడియో వాల్యూం కొద్దిగా పెంచి-వాకిలి గ బెట్టి వొచ్చింది జయ.

సారథి చటుక్కున పరుప్మించి లేద్దామనే అను కున్నాడుగాని గడుసుగా-వొడుపుగా-దౌర్జన్యంగా తోసేసి మీదబడిపోయింది జయ.

* * *

"ఎనిమిదో నెల్లోనే మా ఆడోళ్ళు ప్రిమె చ్యూర్ డెలివరీ అయింది గురూ!" అన్నాడు సారథి

గుండెలు దడదడ లాడుతోండగా "అడా మగా?" అన్నాడు తను


"ఆడపిల్ల" అంటూ జేబులోంచి-వున్న ఒక్క సిగరెట్టూ తీసి తుంపి-సహం వాడు నోట్లో బెట్టు కుని మిగతా సగం ముక్క తనకి అందించేడు సారథి!

*

ఆరోగ్యవంతమైన జీవితానికి
ఆరోగ్యకరమైన రక్షణ

జండు
చ్యవనప్రాశ
స్పెషల్

ఆరోగ్యదాయకమైన శుద్ధమైన నేతితో తయారు చేయబడినది




మీ కుటుంబాన్ని స్వస్థంగా ఉంచండి

3-Brothers/ZCS/Tel/R